నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎల్ఓసీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్



మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురికి సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేతుల మీదుగా ఎల్లారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసిలు అందజేసినట్టు బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దివిటి రమేష్ తెలిపారు. మండలంలోని నలుగురికి ఎల్వోసీ చెక్కులు అందజేశారు. వీరి వెంట మండల అధ్యక్షుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహానికి అవమానం

నవతెలంగాణ-బోధన్‌టౌన్



మండలంలోని హున్సా గ్రామంలో మమాత్మగాంధీ విగ్రహానికి మరమ్మతులు చేపట్టకుండా నామమాత్రంగా పూలదండలు వేసి జయంతి వేడుకలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మహెూన్నతమైన వ్యక్తి జయంతి రోజున విగ్రహానికి రంగులు వేయకుండా, మరమ్మతులు చేపట్టకుండా జయంతి వేడుకలు నిర్వహించడంపై ప్రజలు విమర్శించారు.

కనీస వేతనం ఇవ్వాలి

- ఆశావర్కర్ల డిమాండ్
- మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి

నవతెలంగాణ-విలేకరుల బృందం

తమకు కనీస వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. కొన్ని రోజులుగా వారు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలను అందజేసి నిరసన వ్యక్తం చేశారు.



కోటగిరి : సమ్మెలో పాల్గొన్న ఆశావర్కర్లు



రాజంపేట్ : సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు

వర్ని : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు చేపడుతున్న నిరవధిక సమ్మెకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.విఠల్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళ ఉద్యోగుల పట్ల సీఎం కేసీఆర్ హిట్లర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆశా కార్యకర్తలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అప్పటివరకు 18వేలు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, సీనియర్ ఆశావర్కర్లను సెకండ్ ఏఎన్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని రోడ్లెక్కి సమ్మె చేస్తుంటే కేసీఆర్ చూసీచూడనట్లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహార శైలి ఉండడం మహిళలను అవమానపరిచే విధంగా ఉందని ధ్వజమెత్తారు. ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. లేకపోతే ఆశా కార్యకర్తల పోరాటానికి తెలుగుదేశం పార్టీ మద్దతుగా ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడు నన్నేసాబ్, ఆశా కార్యకర్తలు పద్మ, గంగా, లక్ష్మి, వాణి, భూలక్ష్మి మాధవి, కవిత, ఆసియా తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని ఆశాకార్యకర్తలు గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఆశకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పారితోషికం వద్దు ఫిక్స్‌డ్ వేతనం కావాలని డిమాండ్ చేశారు. పి.ఎఫ్, ఈయస్ఐ ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, సవిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరి : మండల కేంద్రంలో కొన్ని రోజుల నుంచి ఆశావర్కర్లు వారి డిమాండ్ నిర్వహించాలని నిరవధికంగా సమ్మె నిర్వహిస్తున్న ఆశావర్కర్లకు గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు యేశాల గంగాధర్ సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏశాల గంగాధర్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు గైని రాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశావర్కర్లతో నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేయటానికి నియమించుకొని అనేక పనులు చేయిస్తూ, గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం గానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ ఆశావర్కర్లకు భయభ్రాంతులకు గురిచేస్తూ సమ్మెను విరమింపజేయాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని, వారు అడిగిన ఒక్క డిమాండ్లు ప్రధానంగా నెలకు రూ.18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాదబీమా ఐదు లక్ష రూపాయలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బకాయి బిల్లులు చెల్లించాలని, అర్హులైన ఆశావర్కర్లకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఆశావర్కర్లు గాంధీజీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల మండల అధ్యక్షురాలు సుజాత, మండల కార్యదర్శి అనురాధ, మండల కోశాధికారి స్వప్న, ఆశావర్కర్లు లక్ష్మి, రమ, మహేశ్వరి, లలిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని, గాంధీ విగ్రహానికి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల గౌరవ వేతనం అందజేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లావణ్య, సరిత, రేఖ, కవితా, సువర్ణ భాగ్య, శారద, పావని, గంగామణి, అజ్మీరా, నజియా, స్రవంతి, సుజాత, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం అందజేయాలి

రాజంపేట్ : మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు సంఘీభావంగా మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు యాదవరెడ్డి, సీనియర్ నాయకులు వీరన్న, కె.బాలకిషన్, యూత్ మండల అధ్యక్షులు అంకం కృష్ణారావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు రంగ గంగాధర్, ఎన్ఎస్‌యుఐ మండల శాఖ అధ్యక్షులు షేక్ జమీల్, అప్రోచ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గ్యార బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలు, ఆశావర్కర్లు సమ్మెను కొనసాగించారు. గాంధీ జయంతి సందర్భంగా అంగన్వాడీలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెలో భాగంగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గాంధేయ మార్గం
అందరికీ ఆదర్శం

- జయంతి వేడుకల్లో కలెక్టర్, మేయర్

నవతెలంగాణ కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్

గాంధేయ మార్గం అందరికీ ఆదర్శమని, అనుసరణీయమని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్‌లో గల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామంలో అహింసా మార్గాన్ని ఎంచుకుని, అలుపెరుగని పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మాగాంధీ అని శ్లాఘించారు. అన్ని కులాలు, మతాలు, అన్ని వర్గాల వారిని ఏకతాటిపైకి చేర్చి అహింసా పద్ధతిలోనే ఆంగ్లేయులతో పోరాడారని గుర్తు చేశారు. మహాత్ముడు చూపిన అహింసా మార్గం అన్ని కాలాలకు, అన్ని తరాల వారికి ఆదర్శం, అనుసరణీయమని అన్నారు. మహాత్ముడి జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకుని స్ఫూర్తి పొందాలని, జాతిపిత చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అందుకే ప్రభుత్వం మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. మేయర్ నీతూకిరణ్ మాట్లాడుతూ.. అహింసా, సత్యాగ్రహంను ఆయుధంగా మల్చుకుని భారత స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లిన ఆదర్శనీయులు మహాత్మాగాంధీ అని అన్నారు. అహింసా మార్గంలోనే సుదీర్ఘ పోరాటం చేసి ఆంగ్లేయులను పారద్రోలి దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సాధించి పెట్టారని కొనియాడారు. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచారణాత్మకంగా అమలు చేస్తూనే, ఇతరులకు వాటిని సూచించడం వల్లనే అవి ప్రపంచ వ్యాప్తంగా ఆచారణాత్మకం అయ్యాయని అన్నారు. మహాత్ముడి ఆశయాలు భావితరాలకు తెలియజేస్తూ వారిలో స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

12ఏండ్లకు పాదరక్షలు ధరించిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ




మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముత్యాల మనోహర్‌రెడ్డి 12 ఏండ్ల తర్వాత పాదరక్షలు ధరించారు. ఏండ్ల నుంచి పసుపు బోర్డు కోసం నిజామాబాద్ జిల్లా రైతులు పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే 2011 సంవత్సరం నుంచి మనోహర్‌రెడ్డి పసుపు బోర్డు వచ్చే వరకూ చెప్పులు ధరించకూడదని నిర్ణయించుకున్నాడు. ఆ మేరకు గత 12 సంవత్సరాలుగా ఆయన పాదరక్షలు లేకుండానే వ్యవసాయ పొలానికి వెళ్లేవారు. గ్రామంతో పాటు ఎక్కడికి వెళ్ళినా పాదరక్షలు లేకుండానే వెళ్లేవారు. అలాగే పసుపు బోర్డు కోసం తిరుపతి, ఢిల్లీకి పాదయాత్ర చేశారు. అయితే ఈనెల 01 న నిర్వహించిన సభలో ప్రధాన మోడీ పసుపు బోర్డు ప్రకటించిన తర్వాతనే సోమవారం ఆయన చెప్పులు ధరించారు. కాగా బీజేపీ జిల్లా కార్యాలయం నుంచి మనోహర్‌రెడ్డికి పిలుపు అందింది. దీంతో ఆయన బీజేపీ కార్యాలయానికి వెళ్లగా.. జిల్లా నాయకులు ఆయన్ను అభినందించారు.

న్యాయం చేయాలి

- గాంధీ విగ్రహానికి మధ్యాహ్న భోజన కార్మికుల నివాళి

నవతెలంగాణ-బోధన్



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్మికులు

ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం గాంధీ జయంతి సందర్భంగా బోధన్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి మొరపెట్టుకున్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు రావలసిన బకాయి వేతనాలను ప్రభుత్వం విడుదల చేయాలని, ఉద్యోగుల క్రమబద్ధీకరణ తక్షణమే చేపట్టాలని అన్నారు. చాలీచాలని వేతనాలతో పెరిగిన ధరలకు అనుగుణంగా సరుకులు కొనలేక ఇబ్బందులు పడుతున్నామని కావున ప్రభుత్వం తమ బాధను ఆలకించి సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రూప, ఉమా, శ్యామ్‌రావు, పుష్ప, లక్ష్మి, గంగమ్మ, ఈశ్వరి, ధర్మయ్య, శివరాం, లావణ్య, సుశీలబాయి, సుభద్రభాయి పాల్గొన్నారు.

ఉత్నూర్ ఉప సర్పంచ్ మృతి

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఉత్నూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ అరిగె సాయిలు సోమవారం మరణించినట్లు తెలిపారు. ఈయన చనిపోయిన వార్త తెలియగానే మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అంత్యక్రియలకు హాజరై ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన అంతిమ యాత్రలో ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి.

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు

- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-మద్నూర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని జుక్కల్ ఎమ్మెల్యే హనమంతు షిండే అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్, డోంగ్లి, ఉమ్మడి మండలాలకు చెందిన కార్యకర్తల సమావేశాన్ని మద్నూర్ మండల కేంద్రంలోని గురు ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎమ్మెల్యేకు వందలాది వాహనాల్లో పెద్దఎక్లారా గేటు వద్ద వందల సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీగా మద్నూర్ మండల కేంద్రానికి చేరుకొని గాంధీచౌక్ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గురు ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పథకం లేని ఇల్లు లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు షేక్ గఫర్, ఇరు మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బస్సీ పటేల్, శశాంక్ పటేల్, మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మాజీ చైర్మన్ పాకాల విజయ్, పండిత్‌రావ్ పటేల్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బసవరాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పెంటఖుర్దులో పర్యటించిన దళిత సంఘాల నాయకులు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని పెంటాఖుర్దు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు శివయ్య 'తనను ఏమే అంటూ పిలవడం, కులం పేరుతో పిలవడం అనేది విషయం వాస్తవమే'నని బాధిత గిరిజన విద్యార్థిని సోమవారం ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులకు తెలిపింది. సోమవారం పెంటాఖుర్దు గ్రామంలో ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు గిరిజన విద్యార్థిని నుంచి జరిగిన సంఘటనపై మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తరగతి గదిలో అందరిముందు కులం పేరుతో పిలవడం చేస్తాడని ఈ విషయంపై మరో ఉపాధ్యాయునికి చెప్పినట్టు విద్యార్థిని తెలిపింది. అయినా ఆ సారులో మార్పు రాలేదని తన ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే గతంలో ఒకసారి ఈ విద్యార్థికి గట్టిగ కొట్టినట్టు విద్యార్థి కుటుంబీకులు తెలిపారు. ఏదేమైనా పాఠశాలలో సదరు ఉపాధ్యాయుల తీరు అంతటా చర్చనీయాంశం అయ్యింది. విద్యార్థులను కులం పేరుతో అవహేళన చేస్తూ కించపరిచేలా మాట్లాడిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడమే కాకుండా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ న్యాయవాది నీరడి ఈశ్వర్ డిమాండ్ చేశారు. నేటి కాలంలో కులం పేరుతో అవహేళన చేయడం విద్యార్థుల మధ్య వైశ్యమ్యాలు పెంచేలా మాట్లాడడం తీవ్రమైన చర్య అని వారిపై తప్పనిసరిగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాధితులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఎస్పీ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగర్ పాండు, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు, నీరడి రవికుమార్, సాలెన్ సంజీవ్, రాహుల్, విట్టల్ తదితరులున్నారు.

సీనియర్ సిటిజన్‌లకు సన్మానం

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రానికి చెందిన సీనియర్ సిటిజన్ విశ్రాంత ఉపాధ్యాయుడు కదం హనుమంతరావు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల అంబయ్య సేట్‌లకు గాంధీ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఎడపల్లి ప్రతినిధులు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షురాలు మెర్సి, క్లబ్ ప్రతినిధులు ప్రకాష్‌రావు, గంగారెడ్డి, మనోజ్‌కుమార్, కాశీనాథ్‌గుప్తా, బంజ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో గ్రామసభ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివరాలను సభ్యులకు తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, కార్యదర్శి రాజేందర్‌రావు, అంగన్వాడి కార్యకర్తలు, సుజాత, సురేఖ, రాజ్యలక్ష్మి, పద్మ, రజిత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోర్గంలో సీసీ రోడ్డు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో సర్పంచ్ వాణి సాయిరెడ్డి, జడ్పిటిసి మేక విజయ సంతోష్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి 25 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ నిధులతో పనులను ప్రారంభించినట్లు వారి పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా రోడ్డు మరమ్మతులు లేక బీసీ కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు కలగడంతో, బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకిల్ సహకారంతో రోడ్డు మరమ్మతులు జరుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫిరోజ్ ఉద్దీన్, ఎంపీటీసీ రుక్మిణి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, స్థానిక పెద్దలు గంగాధర్, పాషా, నిజాం ముద్దిన్, లక్ష్మణ్, సంతోష్ ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రభుత్వ మనసు మారాలి

మహాత్మాగాంధీ విగ్రహనికి అంగన్‌వాడి ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-పిట్లం



గాంధీ విగ్రహానికి వినతినిస్తున్న అంగన్‌వాడీలు

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా కెసిఆర్ ప్రభుత్వం మనసు మారేలా కృషి చేయాలని మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. సోమవారం అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 22వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కనీస వేతనంలో భాగంగా 26 వేల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికుల అందించే పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ తదితర డిమాండ్లపై తక్షణమే చర్చలు జరిపి అంగన్వాడి ఉద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాధా, పిట్లం, చిన్నకొడప్‌గల్, రాంపూర్ సెక్టర్ల లీడర్లు అన్నారం అనురాధ, జంగం సుమలత, కారేగాం అనురాధ, సుజాత, జగదీశ్వరి, గౌరవ్వ, పార్వతి, టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-జుక్కల్



చైర్మెన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ పున్న రాజేశ్వర్‌ను, జిల్లా కార్యదర్శి బుగ్గారెడ్డి, జిల్లా గ్రంథాలయ పాఠకుడు కపిల్, మండల సహాయకుడు గోపాల్‌ను పాఠకులు సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో కొత్త గ్రంథాలయ భవనం నిర్మాణం అయిందని, అన్ని హంగులతో పూర్తి చేశామని అన్నారు. మారుముల ప్రాంతంలో మేజర్ జీపీ గ్రామాలలో గ్రంథాలయాలను కూడా అనుమతులిచ్చి మినీ గ్రంథాలయాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల పేద పిల్లలకు, యువకులకు అందుబాటులోకి తెచ్చామని చైర్మెన్ అన్నారు. అనంతరం పాఠకులు చైర్మెన్‌ను ఘణంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ పాఠకుడు కపిల్, జుక్కల్ మండల కేంద్ర గ్రంథ పాలకుడు రాజు, పాఠకులు కుమారస్వామి, జాదవ్ మనోహర్, షిండే విజయ్, మారుతి, పండరి, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఏకచక్రేశ్వర శివ మందిరంలో ప్రసాదం కౌంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

పట్టణంలోని చక్రేశ్వర శివాలయంలో సోమవారం లడ్డు, పులిహోర, ఇతర ప్రసాదాల పంపిణీ కోసం సోమవారం కౌంటర్ చేశారు. నిజామాబాద్‌కు చెందిన సురేష్ రూ.లక్ష 25 వేలకు వేలం పాటల్లో కౌంటర్ దక్కించుకున్నట్టు ఆలయ చైర్మన్ బీర్కుర్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేసామని, దీనిని సద్వినియోగించుకోవాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

అర్హులైన వారికే దళిత బంధు ఇవ్వాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి


ముళ్లకంచెవేసి నిరసన తెలుపుతున్న దళితులు

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తమ గ్రామానికి రావద్దని ఆరోపిస్తూ రోడ్డును దిగ్బంధనం చేసిన ఘటన సోమవారం ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. దళిత బంధులో అర్హులైన వారిని గుర్తించి దళిత బంధు అందజేయాలని వారన్నారు. సోమవారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి వాస్తున్నారనే సమాచారంతో కొందరు దళితులు గ్రామ శివా రులో ముళ్ళ కంచె వేసి ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు, ప్రజా ప్రతినిధులు చేరుకుని వారిని సముదాయించారు.

పర్యాటక కేంద్రంగా సిద్ధ రామేశ్వర ఆలయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలో ఉన్న సిద్ధ రామేశ్వర ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. సోమవారం కుటుంబ సమేతంగా సిద్ధరామేశ్వర ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద పునరుద్ధరిస్తున్న కోనేరును పరిశీలించి కోనేరు నిర్మాణ పనులను దిరైన్ వాటర్ ప్రాజెక్టు వ్యవస్థాపకురాలు కల్పనా రమేష్, ప్రముఖ ఆర్కియాలజిస్ట్ పూర్తి వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. తమిళనాడుకు చెందిన పలువురు దాతలు ఆలయ అభివృద్ధికి విరాళాలుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనంతరావు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహ అధికారి శ్రీధర్, ఆలయ పూజారులు సిద్ధగిరి శర్మ, రామగిరి శర్మ రాజేశ్వర శర్మ ఉన్నారు.

మా డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేలా చూడు

- గాంధీ విగ్రహానికి అంగన్వాడీ టీచర్ల వినతులు

నవతెలంగాణ-విలేకరులు


మోపాల్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు


భీంగల్‌లో..

మోపాల్: మండలంలోని అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లు సోమవారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లీడర్లు రజిని, రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కనీసం గాంధీజీ కలలు కన్న సహకారం నెరవేరాలని అలాగే తమ సమస్యలను కూడా పరిష్కరించే విధంగా కేసీఆర్ మనసు మారాలని అన్నారు. ఇన్ని రోజుల నుంచి నిరసన చేస్తున్న తమను పట్టించుకునే ప్రభుత్వ అధికారులు కానీ శాసనసభ్యులు కానీ లేకుండా పోయారని అన్నారు. ఆడవారిని ఇంతగానం బాధ పెట్టడం ప్రభుత్వానికి తగదని మేము కూడా బంగారు తెలంగాణలో భాగస్వాములమేనని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తమ ఆవేదనను అర్థం చేసుకుని తమ డిమాండ్ పరిష్కరించాలని వారు కోరారు.

మోర్తాడ్: మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లుతోబాటు మధ్యన భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులు సోమవారం గాంధీకి వినతి పత్రాన్ని అందజేశారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే మార్గాన్ని చూపించాలంటూ వినతిపత్రం అందించారు. నెలకు 26 వేల వేతనంతోపాటు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలంటూ డిమాండ్ చేశారు. 22 రోజులుగా సమ్మెచేస్తున్న ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తూ తక్షణమే తమ డిమాండ్లను నెరవేరుస్తూ 26వేల వేతనం అందించాలని అన్నారు.

భీంగల్ : తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మెలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు అనంతరం బడా భీంగల్ చౌరస్తా వద్ద సమ్మెలో కూర్చున్నారు. అంతకుముందు పట్టణ కేంద్రంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. సమ్మెలో సెక్టార్ నాయకులు ప్రమీల, గంగ లక్ష్మి సునీత, ఆయాలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంలోని హాసకొత్తూర్ చౌరస్తా వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారంతో 22వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం వద్ద నుండి గ్రామ శివారులోని గాంధీనగర్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు అంగన్వాడి ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భీంగల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున మాట్లాడుతూ 22 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి, రూ. 26వేల వేతనం ఇవ్వాలన్నారు. చిన్నపిల్లల ఆలనా పాలన చూస్తూ పోషక ఆహారం అందిస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం చిన్నచూపు చూడడం శోచనీయమన్నారు. అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల, అంగన్వాడీ టీచర్లు చిలువేరి బాలమణి, మంజుల రాణి, మారుపాక పద్మ, లావణ్య, మేకల అంజని దేవి, కత్తెరపాక శోభ, చింత సువర్ణ, ఆయాలు, పాల్గొన్నారు.

ముప్కాల్: మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి అంగన్‌వాడీ టీచర్లు డిమాండ్లతో కూడిన వినతిని సమర్పించి నిరసన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే సమ్మె కొనసాగుతుందని అంగన్ వాడి ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షురాలు వసంత అన్నారు. అంగన్ వాడి ఉపాధ్యాయులు, హెల్పర్లు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లిలో..


మోర్తాడ్‌లో..


ముప్కాల్‌లో..

జవహర్ నవోదయ, సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ, రాష్ట్రంలో సైనిక్ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రానికి దేశ ప్రధానమంత్రి మోడీ వస్తున్న సందర్భంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాకు జవహర్ నవోదయ పాఠశాలను, . తెలంగాణ రాష్ట్రానికి నాలుగు సైనిక్ పాఠశాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా ప్రభుత్వ సీబీఎస్ఈ సిలబస్ ద్వారా విద్యార్థులు జాతీయస్థాయిలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాష్ట్ర యూనివర్సిటీల్లో చదివే ప్రతీ పరిశోధక విద్యార్థికి ఫెలోషిప్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసంధానంగా ఉండే కేజీబీవీ, ఏకలవ్య, యూనివర్సిటీలకు సంబంధించిన విద్యాసంస్థలకు అధిక నిధులు కేటాయించి ఇన్నోవేషన్ గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు కేంద్ర ప్రభుత్వం, యూజీసీ, ఇతర గ్రాంట్స్ నుండి ఆర్థికంగా సహాయం అందించి పరిశోధనల, సైంటిఫిక్ వాతావరణాన్ని పెంపొందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు గణేష్,తిరుమలేష్, మహేష్ రాజేష్,ప్రసాద్, హరికృష్ణ పాల్గొన్నారు.

చిన్నారులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మహాత్మ గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్ర శివారులోని గాంధీ నగర్ వద్ద మహాత్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అరటి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్యాల సుభాష్ గౌడ్, రైతు విభాగం మండల అధ్యక్షులు బద్దం రాజశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు హల్దే శ్రీనివాస్, యువజన విభాగ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రఘు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి ఆశ కార్యకర్తల వినతి


వినతిపత్రం అందజేస్తున్న ఆశాకార్యకర్తలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశాల సమ్మె సోమవారంతో ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు బషీరాబాద్ చౌరస్తా నుండి చౌట్‌పల్లి గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతి మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాలుగా ఆశా వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు ప్రభుత్వాలు చాలీచాలని జీతాలు చెల్లిస్తునానయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.18వేల ఫిక్స్ వేతనంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆశాలకు పని భారం తగ్గించి జాబ్ చార్ట్ 32 రకాల రిజిస్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. సీనియర్ ఆశా వర్కర్లను సెకండ్ ఏఎన్ఎంలుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లావణ్య, కోశాధికారి సంధ్య, కార్యదర్శి మమత, సహ కారదర్శి లత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకగ్రీవ తీర్మానాలు



నవతెలంగాణ-సందిపేట్

మండలంలోని వెల్మల్ గ్రామానికి చెందిన అయిలి , బైన పంత వారు సుమారు 50 కుటుంబాలు వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి ఉంటుందని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పియూసి చైర్మన్ ఆశన్నగారి జీవన్ రెడ్డి నియోజకవర్గంలో మున్నూరు కాపు వర్గాన్ని ఎంతో అభివృద్ధి పర్చడాని దీంతోపాటు అనేక నిధులు తమకు మంజూరు చేశాడని వారు తెలిపారు. దీంతో వచ్చే ఎన్నికల్లో గ్రామ మున్నూరు కాపు ప్రజాలమంత ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వైపు ఉంటామని కారు గుర్తుకు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మానం కాపిని మండల ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి , వైస్ ఎంపిపి దేవేందర్, ఐలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్ కు అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు చందన సాయరెడ్డి, బాల గంగాధర్, కో.ఆప్షన్ మెంబెర్ సయ్యద్ , వెల్మల్ రాజన్న, ఉప సర్పంచ్ ముప్పేడ నారాయణ, కేజీ సురేష్ ,రఫీ, పెద్ద గంగారాం, అరుణ్, గంగాధర్, విజయ్, శంకర్,లాలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఐదవ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీచౌక్‌లోగల గాంధీజీ విగ్రహానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. బ్రిటిష్ ముష్కరుల నుండి శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్రం సిద్ధింపజేసిన మహాత్మా గాంధీ పోరాట బాటలో మధ్యాహ్న భోజన కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుంటే పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. మధ్యాహ్న భోజన నిర్వహణ కోసం ప్రభుత్వమే సరుకులను సప్లై చేయాలని, వంటకార్మికులకు కనీస వేతనం ఇరవై ఒక్కవేల రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగంగాధర్, నాయకులు సురేందర్ రెడ్డి జక్కం సుజాత, లక్ష్మి పర్వావ్వ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షునిగా సాయి కృష్ణ రెడ్డి నియామకం

నవతెలంగాణ-ఆర్మూర్



పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులుగా నందిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్, అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డిని సోమవారం నియమించారు. ఆదివారం సిద్దులగుట్టపై జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్టు అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి గారు, సభ్యులు దామోదర్ రెడ్డి ప్రకటించారు. గ్రామాల్లో ధ్యానం, శాఖాహారం పిరమిడ్‌పై అవగాహన కల్పిస్తూ ప్రజలందరినీ జాగ్రత్తపరచాలని తెలిపారు.

రూ.2 కోట్ల 65 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్, రాజరాజేశ్వరి నగర్ గ్రామాల్లో సోమవారం రూ.2 కోట్ల 65 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలం తడ్ పాకల్ రోడ్డుపై రాజరాజేశ్వరి నగర్ గ్రామ శివారులో రూ.కోటి 12లక్షలతో న్యారో బ్రిడ్జి వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు. ఉప్లూర్ లో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించి రూ.కోటి 55 లక్షలతో ఉప్లూర్, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామాల మధ్య బిటి రోడ్డు రెన్యువల్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు గౌతమి, సర్పంచ్ లు బద్దం పద్మ చిన్నారెడ్డి, అమర గోని రోజా సదాశివ గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, రైతు రాష్ట్ర నాయకులు కోటపాటి నరసింహనాయుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజారామ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ పాల్గొన్నారు

జీపీ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి

5న చలో హైదరాబాద్

పంచాయతీ ఉద్యోగ, కార్మికుల పాల్గొని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ధర్పల్లి

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల వేతనాలను పెంచి పర్మినెంట్ చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేస్తే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జేఏసీతో చర్చలు జపి సమ్మె విరమించాలని సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన మాట అమలు చేయకపోవడంతో ఈనెల 5న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్‌యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర అధ్యక్షులు దాసు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సందర్భంగా, కార్మికుల పర్మినెంట్ హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దుచేసి, రాష్ట్రంలో మూడు లక్షల ఉద్యోగాలను ఇస్తామని హామీని మర్చిపోయి చెలగాటమాడుతున్నారని అన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26న తీర్పు ఇచ్చిన రాష్ట్రంలో అమలు చేయకపోవడం శోషనీయమని ఆయన అన్నారు. కారోబార్లకు ప్రత్యేక హెూదా కల్పించాలని, కనీస వేతనం 19వేలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని, ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని దాసు డిమాండ్ చేశారు. సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు వి బాలయ్య, వీ పద్మ, గంగన్న, నిమ్మల భూమేష్, నర్సక్క, తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో గ్రామసభ, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో సోమవారం సచ్చత హి సేవలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించి, స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి మనోహర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ విక్రమ్, వార్డు సభ్యులు లావణ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్, నాయకులు నెల్ల రమేష్, సాగర్, రమేష్, మోహన్, దేవదాస్, ముత్తెన్న, కృష్ణ, సత్యానంద్, రాకెష్, రమేష్,, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే పసుపు బోర్డు ప్రకటన

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాబోయే ఎన్నికల్లో లబ్ధి కోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పసుపు బోర్డు ప్రకటన చేశారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రేగుంట దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో గెలిచిన ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని ఎంపీ అరవింద్ బాండ్ పేపర్ రాసిచ్చి మాట చెప్పాడని... మళ్లీ ఎన్నికలు రానున్న తరుణంలో రైతులను మోసం చేసేందుకే పసుపు బోర్డు ప్రకటనతో నాటకమాడుతున్నారన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటే పార్లమెంట్ లో చట్ట సవరణ చేయాల్సి ఉంటుందని, బిజెపి పార్టీకి నిజంగా రైతుల మీద ప్రేమ, చిత్తశుద్ధి ఉండి ఉంటే మొన్నటి ప్రత్యేక సమావేశాల్లో ఎందుకు పసుపు బోర్డు కోసం బిల్లు పెట్టలేదని ప్రశ్నించారు. సమావేశంలో చౌట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, సర్పంచ్ గడ్డం స్వామి, కో ఆప్షన్ సభ్యుడు అజ్మత్ హుస్సేన్, మండల రైతు విభాగం అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, మండల ఉపాధ్యక్షుడు మల్యాల సుభాష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న శివరాం మహారాజ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని దేవి తండాకు చెందిన శివరాం మహారాజ్ కు కేంద్ర కార్మిక శాఖా మంత్రి చేతుల మీదుగా దేశ రాజధాని ఢిల్లీలో ఇండియన్ ఐకాన్ అవార్డును సోమవారం అందుకున్నారు. శివరాం మహారాజ్ 14 ఏళ్ళుగా రాష్ట్రంలో బంజారా సమాజం గురించి ఎన్నో కార్యక్రమాలు చేశారని అన్నారు. దేవి తండాలో అలయ నిర్మాణం కోసం బంజారాలకు రాజకీయంగా ఎదగడానికి రాజగోపురం నిర్మాణం చేపట్టడానికి చేసిన కృషికి ఫలితంగా ఢిల్లీలోని ఇండియన్ ఐకాన్ అవార్డు వరించిందని తెలిపారు.

3న చిన్నయ్య స్మారక జిల్లా స్థాయి టోర్నమెంట్

నవతెలంగాణ-బాల్కొండ

ఈనెల 3న కీర్తిశేషులు కే చిన్నయ్య స్మారక 67వ స్కూల్ గేమ్స్ కబడ్డీ , కోకో అండర్ 14 , 17 బాల బాలికల జిల్లా స్థాయి టోర్నమెంట్ , సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్టు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె సంగీతరావ్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బి మల్లేష్ గౌడ్ మటోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జైడి రాజ్ కుమార్ సోమవారం తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కే సంగీతరావు మాట్లాడుతూ రేపు జరిగే టోర్నమెంట్లో 11 జోన్ల నుంచి కబడ్డీ, ఖోఖో అండర్ 14, 17 బాల బాలికల విభాగాల్లో సుమారు 1100 మంది క్రీడాకారులు 100 మంది అఫీషియల్స్ పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు మర్కంటి గంగామోహన్, ఆశీల అనిల్, కో కో సంజీవ్, రాజేశ్వర్, అంజాద్, మధు సౌజన్య పాల్గొన్నారు.

అధికారులకు జీతాలు జగన్ ఇంటి నుండి ఇవ్వడం లేదు

- టీడీపీ నిజామాబాద్ పార్లమెంటు ఇన్‌ఛార్జి దేగం యాదాగౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


మాట్లాడుతున్న దేగం యాదాగౌడ్

అధికారులు తీసుకునే జీతాలు జగన్ ఇంటి నుండి ఇవ్వడం లేదని, అది ప్రజల సొమ్ము అని ప్రజలకు సేవ చేస్తున్న నాయకుడిని అరెస్టు చేయడంలో జగన్ కాలికింది చెప్పుల వ్యవహరిస్తున్నా రని టిడిపి నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి దేగం యాదాగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిజామాబాద్ నగరంలో ధర్నా చౌక్ వద్ద ఆరోరోజు సోమవారం రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జైల్లో దీక్షకు కూర్చున్నారని, వారికి మద్దతుగా నిరసన తెలిపామని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రస్తుతం వస్తున్న ఆదాయంలో సగానికి పైగా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి వల్లే వస్తుందని తెలిపారు. రేపు సుప్రీంకోర్టులో ఇచ్చే తీర్పుతో న్యాయ వ్యవస్థ పనితీరు తెలుస్తుందని, ప్రజలు న్యాయవ్యవస్థని నమ్మే విధంగా ఈ తీర్పు ఉంటుందని భావిస్తున్నామని అన్నారు. ఆంధ్ర ప్రజలు ఇకనైనా అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, పార్లమెంట్ కమిటీ నాయకులు జ్యోతి నారాయణ, అనుబంధ సంఘ అధ్యక్షులు బిజినెస్ సెల్ బొబ్బ నర్సింహ, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాస్ బాబు, విద్యార్థి విభాగం అధ్యక్షులు సచిన్ పటేల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, సాంస్కృతిక విభాగం జనార్ధన్ చారి, బీసీ సెల్ అధ్యక్షులు దంతాల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

అగ్నిపథ్‌కు ఎంపికైన యువకులకు ఘనసన్మానం

నవతెలంగాణ-కోటగిరి



మండల కేంద్రానికి చెందిన ఆకుల నంద కుమార్, కర్నే సాయి ఈశ్వర్, తెల్ల సాత్విక్, పొమ్మెడి అరుణ్ నలుగురు యువకులు దేశ సేవ చేసేందుకు అగ్నిపథ్‌కు ఎంపికైనందున మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కోటగిరి గ్రామ పంచాయతీలో సోమవారం సర్పంచ్ పత్తి లక్ష్మణ్ ఆధర్వంలో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కూచి సిద్ధూ, గ్రామస్తులు హవగిరి రావు పటేల్, పి.సాయిలు, మాజీ ఎంపీటీసీ సలీం, వార్డుమెంబర్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-లింగంపేట్



మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో సోమవారం నిరుపేద కుటుంబానికి చెందిన పిట్ల అంజయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశానుసారం సర్పంచ్ పద్మనాగరాజు పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చు నిమిత్తం అంజయ్య కుటుంబ సభ్యులకు రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మదన్మోహన్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిమిత్తం రూ.3000లు అందజేశారు. కార్యక్రమంలో సాజిద్‌ఖాన్, అజయ్‌గౌడ్, మాసుల శివకుమార్, రామలింగం, యాదగిరి, నరేష్, కిష్టయ్య, కుమార్, వెంకటి, రాములు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా గాంధీ జయంతి

● నివాళులర్పించిన పలువురు

నవతెలంగాణ-విలేకరుల బృందం

స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్రోద్యమంలో గాంధీజీ చేసిన పోరాటాన్ని కొనియాడారు.



పెద్దకొడప్‌గల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పలువురు



బోధన్ టౌన్ : వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో..



జుక్కల్ : దోస్పలిల్లో..



లింగంపేట్‌లో..



మద్నూర్ మండలంలో..



నిజాంసాగర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



పిట్లం : గ్రామపంచాయతీలో..



పొతంగల్ : గ్రామపంచాయతీలో..



రామారెడ్డిలో..



సదాశివనగర్‌లో..



ఎడపల్లి : మంగల్‌పాడ్‌లో..



బోధన్ : సాలూరా జాడీ జమాల్‌పూర్‌లో



దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో..

బోరు మోటర్ ప్రారంభం



బోరుమోటర్ ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని 9వ వార్డులో నీటి సమస్య ఉన్నందున సోమవారం గ్రామపంచాయతీ నిధుల నుంచి బోరు పనులను స్థానిక సర్పంచ్ దండ బోయిన సంజీవ్, ఉప సర్పంచ్ పోతునూరి ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ.. 9వ వార్డులో నీటి సమస్య ఉండటంతో స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు బోరు పనులను ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సొసైటీ డైరెక్టర్ లక్ష్మాగౌడ్, రైతుబంధు జిల్లా డైరెక్టర్ రాజేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్‌గౌడ్, నాయకులు జంగం లింగం, మైపాల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని బేగంపూర్ గ్రామానికి చెందిన వంకాయల నారాయణ (55) సంవత్సరాలు అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు. గత కొద్ది రోజులుగా ఇతని పెద్ద భార్య అయిన నాగమణితో కేంరాజ్ కల్లాలిలో ఉంటున్నాడు. రేషన్ కార్డ్ కేవైసీ కొరకు 30వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు బేగంపూర్ గ్రామంలోని అతని చిన్న భార్య పద్మ ఇంటికి వచ్చి తిని పడుకున్నాడు. రాత్రి రెండు గంటల సమయంలో నారాయణ ఇంటి బయట నుంచి అరవడంతో డోరు తీసి చూసేసరికి మోకాలు మోచేతులపై గాయాలతో రక్తంతో ఉన్న ఆయనకు నీళ్లు తాగి పడుకోబెట్టారు. ఉదయం ఇంటి పక్కన ఉన్నవాళ్లు పెద్ద భార్యకు ఫోన్ చేసి చెప్పగా ఆమె వచ్చి పిట్లం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లింది. మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని రిఫర్ చేయగా ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మరణించాడు. పెద్ద భార్య నాగమణి ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్మాపూర్‌లో స్వచ్ఛత హి సేవ

నవతెలంగాణ-వర్ని

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా లక్ష్మాపూర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బి.సత్యనారాయణ అధ్యక్షతన గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పంచాయతీ భవన పరిసరాల్లో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.సత్యనారాయణ, ఉప సర్పంచ్ అశ్విని సాయిలు, కార్యవర్గ సభ్యులు గొగుర్ల సరోజన సాయిలు, ఎ.ఎల్లయ్య, వడ్ల బాబు, మహిళా మండల అధ్యక్షురాలు పల్లపు పోశవ్వ, కోటగిరి రాములు, చింతం శ్రీనివాస్, గోగుర్ల సాయిలు, పిట్ల మైశయ్య, గోసుల హన్మండ్లు, నరేడ్ల పోశెట్టి, చింతం సాయిలు, ఎర్రంశెట్టి శంకర్, వెంకటి మేస్త్రీ, యూసుఫ్, సించెలీ గంగాధర్, కమ్మరి సాయిలు, వ్యవసాయశాఖ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో గాంధీ జయంతి వేడుకలు..

చందూర్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ దాసరి గంగారం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి పరిశుభ్రతపై చర్చించారు. కార్యక్రమంలో వార్డ్‌మెంబర్లు చిన్నమ్మ సావిత్రి, గ్రామ అధ్యక్షులు కృష్ణ గౌడ్, బాలరాజు గౌడ్, నరహరి, సలీమ్, ఇందూర్ సాయిలు, వీఓఏ అను తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-వర్ని(మోస్రా)/ఎల్లారెడ్డి

అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సమ్మెలో భాగంగా గాంధీ జయంతి సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సోమవారం మోస్రా మండల కేంద్రంలో అంగన్‌వాడీ, ఆశా ఉద్యోగులు సమ్మె శిబిరం బస్టాండ్ ప్రాంతం నుంచి గాంధీ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ, ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, కరుణాదేవి, ఎలిజబెత్ రాణి, ఆసియా, భాగ్యలక్ష్మి, శ్రీలేఖ, రాణి, సుజాత, శ్రీలత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు, మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆశావర్కర్లకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు వారి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న సమ్మె, ఆయాలకు మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. వారికి మద్దతుగా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు రోడ్డుపైనే వంటలు చేసి అందరూ రోడ్డుపైనే కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైస్ ఎంపీపీ నర్సింహులు, జనార్ధన్‌రెడ్డి, ఆఫీజ్, యునుస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. తాడ్వాయి మండలం నందివాడ గ్రామానికి చెందిన 50 మంది రెడ్డి కార్యకర్తలు, బ్రహ్మజివాడి గ్రామానికి చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశవర్కలను పర్మినెంట్ చేస్తాం

● మాజీ మంత్రి, టిపిసిసి కోశాధికారి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆశావర్కర్లను పర్మినెంట్ చేస్తామని, వారి సమస్య లను పరిష్కరిస్తామని మాజీ మంత్రి, టిపిసిసి కోశాధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వీరభద్ర గుడి ఆలయంలో స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశావర్కర్లు చేపడుతున్న సమ్మె శిబిరాన్ని సందర్శించారు. అంతకుముందుగా ఆశావర్కర్లు గాంధీ జయంతి సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని గాంధీ పార్క్‌లో గల గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా సమ్మె శిబిరానికి చేరుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరెంటి లింగం, బోధన్ మాజీ ఎంపీపీ గంగాశంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎడపల్లి మాజీ వైస్ ఎంపీపీ బిల్ల రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఫారాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి శ్రీనివాస్, ఇరెండ్ల నవీన్, రత్నాకర్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

నవతెలంగాణ-బోధన్‌టౌన్/గాంధారి/పిట్లం

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.ఆర్ దేశాయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ షకీల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గాంధారి : పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గాంధారి : మండలంలోని 1993-1994 బ్యాచ్ విద్యార్థులు ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను సోమవారం పంపిణీ చేశారు.

పిట్లం : మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ పూలమాలవేసి నివాళులర్పించారు. కాగా ఆర్యవైశ్య భవనంలో లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొడ్ల రాజు, పట్టణ కమిటీ అధ్యక్షులు గంగాప్రవీణ్, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు ఉడుగుల ప్రేమల, యూత్ అధ్యక్షులు గురుజాల రాము, స్వతంత్ర సమరయోధుని కుమారుడు ఉప్పు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



పిట్లం : గాంధీ జయంతి వేడుకలు

ఏజెంట్లు, హాకార్ల రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

" తెలంగాణ ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ " జనరల్ బాడీ సమావేశాలు హైదరాబాద్ నగరంలోని బోరబండలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి హైదరాబాద్ పట్టణంలోని ప్రతి ఏరియా ఏజెంట్లు, హాకర్లు 16 జిల్లాల నుండి సుమారు 300లకు పైగా సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిజామాబాద్ జిల్లా నుండి వనమాల సత్యం, ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా నుండి రాం ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సిస్టర్స్ కె. ప్రమీల, కె. పవిత్రతో పాటు 40 సంవత్సరాలనుండి పత్రిక ఏజెంట్లు గా కొనసాగుతున్న వారికి సభ్యులందరి సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వనమాల సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా సాధించుకోవాల్సిన సౌకర్యల గురించి సభ్యులకు వివరించారు.

బిజెపి దిష్టిబొమ్మ ఖననం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం బిజెపి పార్టీ దిష్టిబొమ్మను తెలంగాణ యూనివర్సిటీలో ఖననం చేశారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బిజెపి పార్టీ బీసీ సామాజిక వర్గానికి వ్యక్తి ప్రధాని కాబోతున్నాడని చెప్పి దశాబ్ద కాలం పాటు అధికారంలోకి వచ్చి బీసీలను వెన్నుపోటు పొడుస్తూ బీసీల ఓట్లతో అధికారంలోకి వస్తుందని మండిపడ్డారు. కేంద్ర ఉన్నత విద్యాసంస్థల్లో ఐఐటీ, ఐఐఎం పరిశోధక సంస్థల్లో అధ్యాపకుల నియామకాల్లో రిజర్వేషన్లు అమలను సక్రమంగా చేయాలని అన్నారు. పరిశోధక విద్యార్థులకు కేటాయించే యుజిసి నెట్, నాన్ నెట్, ఐసిఎస్ఎస్ఆర్, పోస్ట్ డోక్, ఫెలోషిప్, ప్రాజెక్టు కేటాయించడంలో బీసీలను రిజర్వేషన్లకు కోటాకేటాయించి ఈ దేశ అభివృద్ధికి జరిగే పరిశోధనల్లో భాగస్వాములు చేయాలని జిల్లా పర్యటనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీకాంత్, గిరవెన అభిషేక్ ,సెక్రటరీ నరేష్, గణేష్ రాజేష్ ,సూర్య ,తదితరులు పాల్గొన్నారు

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్


జెండా ఆవిష్కరిస్తున్న కొండగంగాధర్

వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నాందేవ్ వాడలోని కెవిపిఎస్ ప్రధాన కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ.. కేవీపీఎస్ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యసాధన కోసం ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం దళితులకు రెండు ఎకరాల భూమి శ్మశాన వాటికస్థలం ఇవ్వాలని అన్నారు. జీవో నెంబర్ 1235 ప్రకారం.. దళితులకు100 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడుకోవాలని, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, మతసామరస్యం వంటి రాజ్యాంగ మూల స్తంభాల రక్షణ కోసం కేవీపీఎస్ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, కురం పోసెట్టి, రాజు, నెహ్రూ, రఘు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మీడియా రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం దేశంలో మీడియాను సంరక్షించేందుకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని టీయూడబ్ల్యూజే - ఐజేయు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ డిమాండ్ చేశారు. ఐజెయు పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా సోమవారం సేవ్ జర్నలిజం పేరుతో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎడ్ల సంజీవ్ మాట్లాడుతూ ఇండియాలో ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అర్హత కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాస్‌లు పునర్ధరించాలన్నారు. హైదరాబాద్‌తోసహా రాష్ట్రంలోని అన్ని జిల్లా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇచ్చి, క్యాష్ లెస్ చికిత్స ఇవ్వాలని అన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో, జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం సబ్సిడీ అందించాలన్నారు. హెల్త్ కార్డులు కార్పొరేట్ వైద్యశాలలో సక్రమంగా అమలు చేయాలన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి అరవింద్ బాలాజీ, జాతీయ కార్యవర్గ సభ్యులు చింతల గంగాదాస్ , జిల్లా కోశాధికారి సిరిగాద ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆహ్మద అలీఖాన్, ఈనాడు బ్యూరో వెంకట్, సాక్షి బ్యూరో భద్ర రెడ్డి, ఆంధ్రజ్యోతి బ్యూరో సంపత్ రావు, ఎబిఎన్ స్టాఫర్ శ్రీపతి, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, రాజలింగం, దిశ స్టాఫర్ అంతడుపుల రామకృష్ణ జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలు




యోగాపోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

నిజామాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ అధ్వర్యంలో జిల్లా స్థాయి యోగాసన పోటీలు 2023 మండల కేంద్రంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి దాదాపు 310 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఇంచార్జి సల్లగరిగె అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి సిహెచ్ గంగాధర్,అధ్యక్షులు కె. ఈశ్వరయ్య,ఉపాధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి విజేతలకు సర్టిఫికెట్లు,బహుమతులు అందజేశారు . ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని తదుపరి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు


బీఆర్ఎస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఎమ్మెల్యే నివాసంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో సర్పంచుల ఫోరం ప్రెసిడెంట్ రమేష్ ఆధ్వర్యంలో సిరికొండ మండలం కొండాపూర్ కు చెందిన బిజెపి కార్యకర్తలు, నాయకులు 21 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు చేరిన వారికి. పార్టీ కండువా వేసి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కొండాపూర్‌కు చెందిన బిజెపి పార్టీ నుండి నిజామాబాద్ బిజెపి జిల్లా మాజీ ఆర్గనైజర్ డాక్టర్ కేఎస్ చారి, కొండాపూర్ బిజెపి గ్రామశాఖ సభ్యుడు మామిడి మోహన్,కొండ స్వామి, కొండ అన్వేష్, కొండ రాహుల్, మామిడి ప్రశాంత్ పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం ప్రెసిడెంట్ రమేష్ సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్, ఉప సర్పంచ్ సుమన్, వార్డు మెంబర్లు రవి కొండాపూర్, యూత్ ప్రెసిడెంట్ నర్సయ్య, సిరికొండ మండల్ మాజీ జాగృతి అధ్యక్షుడి జగన్, సంతోష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇంచార్జీ ఎంపిడివోకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్ ఎంపీడీవో బ్రహ్మానందంను సన్మానించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు బుల్లెట్ అక్బర్ ఖాన్ అర్గుల్ సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, సెక్రటరీ నరేష్, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.

గాంధీ కలలుగన్న
గ్రామ స్వరాజ్యం కాంక్షకు అనుగుణంగా కేసీఆర్ పాలన

- రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి

నవతెలంగాణ-విలేకరులు


ఆర్మూర్‌లో విద్యుత్ కార్యాలయంలో..


ధర్పల్లిమండలంలో..


కంఠేశ్వర్ : కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో..

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ


కమ్మర్‌పల్లి: వేల్పూర్‌లో నివాళ్లు అర్పిస్తున్న మంత్రి

పంచాయతీల్లో సర్పంచులు, ప్రజలు గాంధీజీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గది మనదేశానికి చేసిన సేవలను కొనియాడారు. జక్రాన్‌పల్లిలో సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి అనంతరం గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. తేజశ్రీ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. వేల్పూర్ మండల కేంద్రం గాంధీ విగ్రహానికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ధర్పల్లి మండలంలోని మైలారం గ్రామంలో ఉప సర్పంచ్ కోలి రాజు తన సొంత ఖర్చులతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్పంచ్ కుర్రోళ్ళ రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. దాతను పంచాయతీ పాలక వర్గం సన్మానం చేశారు. ఆర్మూర్‌లో న్యాయస్థానంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. నిజామాబాద్‌లోని స్నేహసొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్‌లో దివ్యాంగుల పాఠశాలలో గాంధీ జయంతిని నిర్వహించారు. బాల్కొండలో మర్కజ్ కమిటీ, వీర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో, మోపాల్ మండలంలోని మంచిప్పలో, కమ్మర్‌పల్లిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, భీంగల్‌లో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. ఆర్మూర్‌లో విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాయంలో గాంధీ జయంతి నిర్వహించారు.

పసుపుబోర్డు ప్రకటన నీటి మూట కావద్దు

- రైతు జేఏసీ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న రైతు జేఏసీ నాయకులు

పసుపుబోర్డు ప్రధానమంత్రి ప్రకటన నీటి మూట కావొద్దని రైతు జేఏసీ నాయకులు అన్నారు. రైతు ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశంలో నాయకులు ప్రభాకర్. యాదాగౌడ్, దేవారం మాట్లాడుతూ... నాలుగు, దశాబ్ద కాలంగా పసుపుబోర్డు సమస్య అధికారానికి రావడం కోసం పార్టీలకు ఒక ఆయుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో పసుపు బోర్డు సాధించి పెడతానని ముఖ్యమంత్రి కుమార్తె కవిత రైతులకు భరోసా కల్పించి గెలిచి బోర్డు సాధించకపోవడంతో ఎన్నికల్లో 2019 ఎన్నికల్లో రైతులు పెద్దఎత్తున ఉద్యమాలుచేసి 185 మంది రైతులు పోటీ చేసి కవిత ఓటమికి ప్రధాన కారణమైందని గుర్తు చేశారు. ఈ పరిస్థితిని సానుకూలంగా వాడుకోవడానికి బిజెపి అభ్యర్థి ధరంపురి అరవింద్ తాను గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని 100 రూపాయల స్టాంప్ పేపర్‌పై రాతపూర్వక హామీ ఇచ్చి గెలుపొందిన తర్వాత పసుపు బోర్డుకు వ్యతిరేకంగా అనేక సందర్భాల్లో వ్యాఖ్యానాలు చేసి పసుపు బోర్డు కన్నా స్పైసెస్ బోర్డే ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. పసుపు బోర్డువల్ల ప్రయోజనం లేదని, ఉన్న బోర్డుల్ని తొలగిస్తున్నామని, ఇక్కడ నూతనంగా ఇచ్చే సమస్య లేదని ఖరాకండిగా చెప్పి రైతులను మోసం చేశారని గుర్తుచేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్త కథనాన్ని చూపించారు. రెండు నాలుకల ధోరణిగా వ్యవహరిస్తున్న అరవింద్ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రధానమంత్రి మాట నీటి మూట కాకూడదు..

దేశవ్యాప్తంగా 13నెలలు జరిపిన రైతాంగం ఉద్యమాన్ని విరివింప చేయడానికి స్వయంగా ప్రధానమంత్రి రాతపూర్వక హామీలు ఇచ్చి నే టికి అమలు జరప లేని విషయాన్ని గుర్తు చేశారు. 53 రకాల సుగంధ ద్రవ్యాలతో కూడిన స్పైసెస్ బోర్డు నుంచి పసుపును వేరు చేయడానికి పార్లమెంట్లో రాజ్యాంగపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అది ఏదీ లేకుండా హామీ ఇస్తే నీటి మూట కాకుండా ఆచరణ రూపం దాల్చాలని అన్నారు. మాట తప్పితే గత పార్లమెంటు సభ్యులకు జరిగిన గుణపాఠమే రైతులు చెప్తారని హెచ్చరించారు. సమావేశంలో రైతు జేఏసీ నాయకులు. సురిబిర్యాల లింగారెడ్డి, సురేష్, స్వామి యాదవ్, ముత్తెన్న, గంగారాం, రాజన్న, బాబన్న కిషన్, అశోక్, గంగాధర్, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

పోస్ట్‌మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన పోస్ట్ మెన్ అప్సర్‌ను బాచన్ పల్లి గ్రామ సర్పంచ్ ఆకుల కవిత, గంగాధర్ పాలకవర్గం సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. తపాలా శాఖ ద్వారా తెలంగాణ పరిధి నుండి దేశంలోనే ఎక్కువ మొత్తంలో పొదుపు ఖాతాలను ఓపెన్ చేయించారని ఇందులో భాగంగానే బాచన్ పల్లి గ్రామంలో ఒకే రోజు 508 ఖాతాలను తెరిపించారని అన్నారు. అలాగే ప్రతినెల పెన్షన్ల కు ఇబ్బంది పడే వారికి వారి ఇంటికి వెళ్లి అందజేస్తున్న అప్సర్ సేవలు మరువలేనివని సర్పంచ్ ఆకుల కవిత గంగాధర్ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజయ్, పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సి సంఘ భవనానికి భూమి పూజ


భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-బాల్కొండ

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బాల్కొండ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో సోమవారం ఎస్సిమాల సంఘ భవనానికి మాజీ ఎంపీపీ మానేటి నాగభూషణం, ఎంపీటీసీ అనుగుల రాజ్ గౌడ్, నాయకులతో కలిసి సోమవారం భూమిపూజ చేశారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఎస్సిమాదిగ సంఘ భవన నిర్మాణానికి రూ5 లక్షలు మంజూరు చేయించారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చించు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంబరి శరత్, నాయకులు కొండ అశోక్, వీర్ల వెంకటేశ్వర్లు, స్వామినాథ్, సంఘ సభ్యులు మోతీరాం అంబేవార్, గౌతమ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి ప్రశాంత్ రెడ్డి వెంటే మేము

- కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానాలు

నవతెలంగాణ-భీంగల్

రానున్న శాసనసభ ఎన్నికలలో బాల్కొండ ఎమ్మెల్యే మంత్రి ప్రశాంత్ రెడ్డి కి అండగా ఉంటూ ఆయన గెలుపునకు నిరంతరం కృషి చేస్తామని మెండోరా గ్రామంలో గౌడ సంఘం , విశ్వబ్రాహ్మణ సంఘం , ముచ్కూర్ గ్రామంలో రజక సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు చేసి జెడ్పిటిసి చౌటుపల్లి రవి ఎంపీపీ ఆర్మూర్ మహేష్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నరసయ్య లకు అందజేశారు. బాల్కొండ నియోజకవర్గంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధిని మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసి చూపించాడని కనుక పనిచేసే నాయకుడు వెంటే మేము ఉంటామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు రాము, సర్పంచులు, నాయకులు ఉన్నారు.

కల్వకుంట్ల కుటుంబాన్ని గద్దె దించుతాం

- ఎంపీ ధర్మపురి అరవింద్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

తెలంగాణాలో కల్వకుంట్ల కుటుంబాన్ని గద్దె దించుతామని నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. సోమవారం బిజెపి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కల్వకుంట్ల కుటుంబం ప్రజలకు సవలు చేయకుండా తండ్రి తాగుబోతుతోపాటు కూతురు తాగుడు వ్యాపారంలోను పేరు తీసుకువచ్చారని, కొడుకు మత్తు పదార్థాల సేవ చెయడంలోనూ మార్కెటింగ్‌లో బ్రాండ్ అంబాసిడర్ గా ఉండిపోయారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల పైననే గద్దె దించేవరకు ఓడించే వరకు మాట్లాడతానని, అప్పటివరకు నాకు తెలంగాణ ప్రజలు, జిల్లా ప్రజలు కోపరేట్ చేయండని ఎంపీ అన్నారు. కవిత మహిళ అయ్యుండి తాగుడు వ్యాపారం చేయడం దానికి తోడు భారత శక్తి నారిశక్తి అంటూ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ మోసగాడు అని ఎలా కేటీఆర్ అంటారని ఆయన దేశం మొత్తం లో మూడు కోట్ల ఇండ్లు కట్టించారని, ముద్ర లోన్ అందించారని , ఆయుష్మాన్ భారత్ లో ఫ్రీ హెల్త్ ట్రీట్మెంట్ అందిస్తున్నారని, ప్రతి ఒక వర్గానికి ఎన్నో రకాలుగా సేవలు అందిస్తున్నారని అన్నారు. పసుపు బోర్డులో రైతులు విత్తనాలు వేసే సమయం నుంచి వారు అమ్మకం చేసే వరకు ప్రతిదీ పసుపు బోర్డు చూస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేషనల్ టర్మరిక్ బోర్డు ప్రకటన చేశారని అన్నారు. ఈ సందర్భంగా ట్వీట్ చేసిన పోస్టుకు ప్రధానమంత్రి స్పందిస్తూ పసుపు రైతుల ప్రయోజనాల కోసం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఎల్లవేళలా పనిచేస్తామని సూచించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకుని ఉంటే అప్పుడే సమ్మక్క సారక్క ప్రాంతానికి ట్రైబల్ యూనివర్సిటీ, వరంగల్ జిల్లాకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రామగుండంకు పవర్ ప్రాజెక్టు వచ్చేవని తెలిపారు. తొమ్మిదేళ్లలో హైవే లైన్, రైల్వే లైన్ పెంచడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టాక్స్‌లకు నాలుగింతలు కేంద్ర ప్రభుత్వం నిధులు అందించిందని అన్నారు. ఇక్కడ చెరుకు ఫ్యాక్టరీలు నిర్మిస్తే ప్రతిదానిలో కవిత వాటా అడుగుతుందని, అందువల్లనే చెరుకు ఫ్యాక్టరీ ప్రారంభం కావడం లేదని విమర్శించారు. చెరుకు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో రైతులకు మేలు కలుగుతుందని దాంతో ఇథనాల్ పెట్రోల్ తయారుచేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పి ధరలను పెంచుతూ రైతులకు మేలు చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పంటలతో బ్లాక్ మార్కెట్ వ్యాపారం చేస్తుందని అన్నారు. సమావేశంలో ముందుగా నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ సూర్యనారాయణ ఎంపీ అరవింద్ కు పసుపు కొమ్ములతో పూలదండను వేశారు. మీడియా సమావేశం పూర్తయిన తర్వాత రైతులు, కార్యకర్తల సమక్షంలో ఎంపీ అరవింద్, రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బసవ లక్ష్మీ నరసయ్య, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జి ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ నాయకులు పైడి రాకేష్ రెడ్డి, బోధన్ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి పసుపు బోర్డు శుభాకాంక్షలు తెలియజేసుకుని ర్యాలీ నిర్వహించారు.

స్పైస్ బోర్డు గొప్పదా..పసుపు బోర్డు గొప్పదా..

- కాంగ్రెస్‌పార్టీ


మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-మాక్లూర్

కేంద్ర ప్రభుత్వ ఇస్తున్న స్పైస్ బోర్డు గొప్పదా.. పసుపు బోర్డు గొప్పదా.. అని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమ వారం మండలకేంద్రంలో సోమవారం సమావేశం నిర్వహించి మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడానికి కేంద్రం ప్రభుత్వానికి ఒక్క సారి స్పైస్ బోర్డు అని, ఎన్నికల ముందు పసుపు బోర్డు అని చెపుతున్నారనీ అన్నారు. పసుపు బోర్డు కన్న గొప్పది స్పైస్ బోర్డు అని ఇన్ని రోజులు రైతులను నమ్మించి ఎన్నికల ముందు పసుపు బోర్డు అంటూ ఇస్తున్నామని మోసం చేస్తున్నారని అన్నారు. ఇందులో ఏది గొప్పదని ప్రధాన మంత్రి సభలో వివరించాలని కోరారు. అనంతరం మండల కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గొల్ల భూమయ్య మామిడిపల్లి, ఏ. లచ్చన్న మామిడిపల్లి, ఎస్. కే. జాఫర్ మాక్లూర్, ప్రధాన కార్యదర్శిగా మొద్దు భూమయ్య మామిడిపల్లి, వినోద మాక్లూర్ గ్రామాలకు చెందిన వారితో 30 మంది సభ్యులతో మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రకాష్, జిల్లా నాయకులు గంగాధర్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు అలిమ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పీర్ సింగ్, నాయకులు జైల్ సింగ్, మొద్దు స్వామి పాల్గొన్నారు.

పసుపు బోర్డు ప్రకటన ఎన్నికల లబ్ధికోసమే

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట్ల


శంకుస్థాపన చేస్తున్న మంత్రి

ప్రధాని పసుపు బోర్డు ప్రకటన పూర్తిగా ఎన్నికల లబ్ధికోసమేనని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఏర్గట్ల, తొర్తి, గుమ్మిర్యాల్, బట్టాపూర్, తాళ్ళ రాంపూర్, దోంచంద గ్రామాల్లో సుమారు 21 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడానికి మంత్రి ప్రశాంత్ రెడ్డి సోమవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదు రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని బాండ్ పేపర్ రాసి ఇచ్చి, హామీనిచ్చి రైతులను మోసం చేశారని అన్నారు. నిజంగా రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే మొన్నటి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎందుకు బిల్లు పెట్టలేదని ప్రశ్నిస్తున్నానన్నారు. 1986 పార్లమెంట్ ద్వారా చట్టమైన స్పైస్ బోర్డులో భాగంగా ఉన్న పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేక చట్టం చేయాలని ప్రధాని మోడీకి తెల్వదా అని అన్నారు. మంత్రి వెంట రైతు నాయకుడు కోటపాటి నరసింహ నాయుడు, డిసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు రాజారాం యాదవ్, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, వైస్ ఎంపీపీ సల్ల లావణ్య, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, ఏర్గట్ల,తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య, పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్లు కుండ నవీన్,కట్కం పద్మ సాగర్,గద్దె రాధ గంగారాం,భాను ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ఆరు యూనిట్ల గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

మండలకేంద్రంలో గొల్ల కురులకు ఆరు యూనిట్ల గొర్రెలు పంపిణీ చేసినట్లు మండల పశు వైద్యాధికారి శిరీష తెలిపారు. ఎంపీపీ కుంచాల విమల రాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, మండల కో ఆప్షన్ సభ్యుడు బుల్లెట్ అక్బర్ ఖాన్, మండల పశు వైద్య అధికారి శిరీష, తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు


అంత్యక్రియలు చేస్తున్న ఇందూరు యువత

నవతెలంగాణ-కంఠేశ్వర్
మూడురోజుల క్రితం ఆనారోగ్యంతో మృతిచెందిన ఓ గుర్తు తెలియని అనాథ శవానికి అంత్యక్రియలను నిజామాబాద్ రూరల్ ఠాణా ఎస్ఐ మహేష్ అనుమతితో నగరంలోని దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో నిర్వహించామని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు సోమవారం తెలియజేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు దారం గంగాధర్, మద్ది గంగాధర్, ఈ.సి మెంబర్ కాసుల సాయితేజ, నిజామాబాద్ రూరల్ ఠాణా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాణిక్యాల శ్రీనివాస్‌కు సన్మానం



సన్మానంచేస్తున్న ఫాస్టర్లు

నవతెలంగాణ-భీంగల్
క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమితుడైన మానిక్యాల శ్రీనివాస్‌ను మండల ఫాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వరరావు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతకు న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రదాన కార్యదర్శి సుధాకర్ క్రిస్టియన్ డెవలప్మెంట్ ప్రధాన కార్యదర్శి ఇశ్రాయేలు, దైవ జనులు దేవదాసు, డేవిడ్ రాజ్, పద్మారావు, సముయేలు, ఫిలేమోన్, ఫిలిప్, యేసు దాస్, దైవ జనులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షిండే

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు సోమవారం ప్రారంభించారు. మండల కేంద్రంలో సెంట్రింగ్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే హన్మంత్‌షిండే ప్రారంభించారు. అలాగే పెద్ద దేవిసింగ్ తండా నుండి బురుగుపల్లి గ్రామానికి బిటి రోడ్లు కోసం 3 కోట్ల 50 లక్షలు, మన ఊరు మనబడిలో భాగంగా తరగతి గదుల కోసం 32 లక్షల 21వేలు, అంగన్వాడీ నూతన భవనానికి 13లక్షలు, వడ్లం గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ హాల్‌కు 10లక్షలు, మన ఊరు మన బడి పథకంలో తరగతి గదులకు 55 లక్షల 36వేలు, కాటేపల్లిలో రెండు ఎస్సి కమ్యూనిటీ హాల్‌కు రూ.10 లక్షల నిధులు మంజూరు చేసి భూమిపూజ చేశారు. పెద్దకొడపగల్ మండల కేంద్రంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీకి 20 లక్షలు, చిన్నతక్కడ్‌పల్లి గ్రామపంచాయతీ నూతన భవనంకు 20 లక్షలు వెచ్చించి ప్రారంభించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాటేపల్లిలో ఏర్పాటు చేసిన సభలో మాజీ జెడ్పీ చైర్మన్ దఫెదర్ రాజు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు తిర్మల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురుచూస్తున్నాం

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ


మాట్లాడుతున్న కనక ప్రమోద్ మాదిగ

నవతెలంగాణ-కంఠేశ్వర్
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మాదిగ జాతి మొత్తం వేయికళ్లతో ఎదురుచూస్తుందని మూడు దశాబ్దాల పోరాటానికి న్యాయమైన ముగింపు పలకాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ నేడు నిజామాబాద్‌కు వస్తున్న ప్రధానమంత్రి మోడీకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సోమవారం ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏండ్లుగా మాదిగలు పోరాటం చేస్తున్న పోరాటానికి ముగింపు పలకాలని కోరారు. ఎన్నటి నుండో నిజామాబాద్ రైతాంగం కోరుకున్న పసుపు బోర్డు హామీని నెరవేర్చినందుకు నిజామాబాద్ రైతాంగం పక్షాన దన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి మురళి కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. మీరే ఇచ్చిన హామీ అయిన వర్గీకరణ అంశానికి నిజామాబాద్ లో జరిగే ఇందూర్ జనగర్జన సభలో మోడీ మాట్లాడలాని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ భాధ్యత స్థానిక ఎంపీ అరవింద్ తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు పెద్దోళ్ల యమున, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డ ప్రవీణ్, ఆకారం రమేష్, మందర్ల మారుతి, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు సుధ, బోధన్ నాయకులు భూరే శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్‌లో గాంధీ జయంతి

నవతెలంగాణ-మాక్లూర్
మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద స్థానిక సర్పంచ్ అశోక్ కుమార్ అధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి, గాంధీ జయతిని చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలపై, పరిసరాల పరిశుభ్రత పై చర్చించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత సాయిలు, వార్డు మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌కు అండగా ఉంటాం

- ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ జనరంజక పాలన మెచ్చి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా చేస్తు అభివృద్ధి పనులు, సేవలను గుర్తించి రాబోవు ఎన్నికల్లో అండగా ఉంటామంటూ డిచ్ పల్లి మండలం లోని రాంపూర్ డి గ్రామానికి చెందిన శాలివాహన కుమ్మరి సంఘం సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కుల పెద్దలు, సభ్యులు సర్పంచ్ పాపాయి తిరుపతి, ఎంపీటీసీ సుజాత రవి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు పోతుగంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య శాఖ జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలి

- గంగపుత్ర సంఘం



నవతెలంగాణ-కంఠేశ్వర్
మత్స్యశాఖ జిల్లా అధికారి రాజనర్సయ్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని గంగపుత్ర సంఘం ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మాడవేటి వినోద్ కుమార్, నగర అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..కోటగిరి మండలం రాంపూర్ గ్రామంలో చేపల చెరువుల సొసైటీలో గంగపుత్రులను కాదని ముదిరాజ్ లకు సొసైటీ లో సభ్యత్వం ఇవ్వడానికి ముదిరాజ్ లకు వృత్తి నైపుణ్య పరీక్షలను నిర్వహించిన మత్స్య శాఖ జిల్లా అధికారి రాజనర్సయ్య పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గంగపుత్ర నాయకులు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య ద్వారా మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. మంత్రి స్పందిస్తూ గంగపుత్రులు ఉన్న చోట ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర కులాలకు సొసైటీలలో సభ్యత్వం ఇవ్వబోమని చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం న్యాయ సలహా దారులు దుబ్బాక రవి, డిసిసిబి డైరెక్టర్ కె. ఆనంద్, మిట్టపల్లి ఎంపిటిసి బాలగంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బోర్గంలో కామ్రేడ్ పద్మ సంతాప సభ

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని బోర్గం గ్రామంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కామ్రేడ్ పద్మ సంతాప సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి అంకితమైన వడ్డెన్నకు అన్నింటా తానున్నానని, ఆయనను ముందుకు నడిపించిన పద్మకు నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండలంలోని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పద్మ కుమారుడు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

దోస్పల్లిలో గ్రామసభ

నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని దోస్పల్లి గ్రామంలోని జీపీలో సర్పంచ్ సునితా పటేల్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించినట్టు జేపిఎస్ జాదవ్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని కొత్త పనులు, పెండింగ్ పనులు, పల్లెప్రగతి పనులు, పన్నుల వసూళ్ల గురించి చర్చించారు. పాలకవర్గం సభ్యులు పలు పనులకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు డీలర్ బండుపటేల్, జీజాబాయి, యమున, నామ్‌దేవ్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్‌కు సన్మానం


ఎంపీని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్
పట్టణంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో సోమవారం ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను బోధన్ నియోజకవర్గ బిజెపి నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌కు పసుపు బోర్డు మంజూరుకు కృషి చేసినందుకు ఎంపీని సన్మానించినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు మోర్చా అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కార్యాలయం ఊడ్చి నిరసన

నవతెలంగాణ-సదాశివనగర్
మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గాంధీ జయంతి రోజున బీజేపీ జిల్లా కార్యదర్శి, ధర్మారావుపేట ఎంపీటీసీ నాయని మహిపాల్ యాదవ్ ఎంపీపీ, హాల్ గదులు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఆయన ఎంపీటీసీగా గెలిచి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఎంపీటీసీగా కనీస గౌరవం ఇవ్వకుండా తన నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా తనపై వివక్ష చూపిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో తీరుపై నిరసన వ్యక్తం చేశానని చెప్పారు.

58వ రోజుకు చేరిన నిజాం షుగర్స్ కార్మికుల దీక్షలు



దీక్షల్లో కూర్చునన కార్మికులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్
పట్టణంలోని నిజాంషుగర్స్ కార్మికులు చేపడుతున్న దీక్షలు 58వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం దీక్షలో కార్మికులు నయీముద్దీన్, అబ్దుల్ బషీర్, రఘునాథ్, భావన, ఋషి కూర్చోగా వీరికి కార్మికులు ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. దీక్షలు 58 రోజులుగా కొనసాగుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీ ప్రకటన చేయాలి

టీఎస్ ఎంఆర్‌పీఎస్

నవతెలంగాణ-కంఠేశ్వర్
నిజామాబాద్ సభలో వర్గీకరణ విషయంపై ప్రకటన చేయాలని ప్రధానమంత్రిని కోరుతున్నామని టీఎస్ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణికుంట నాంపల్లి తెలిపారు. సోమవారం ఆయన నగరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తామని అనేక సభలు సమావేశాల్లో హామీనిచ్చారని అన్నారు. సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వర్గీకరణ విషయం మర్చిపోయిందన్నారు. వర్గీకరణతోనే మాదిగ మాదిగ ఉప కులాలు అభివృద్ధిలోకి వస్తాయని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఇంచార్జ్ సల్లూరి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గుండారం మోహన్, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ మోతే భూమన్న, డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు చిన్న సాయిలు, నిజామాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు తెడ్డు సాయిలు, గంగామణి, కిరణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేస్తాం


మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-వర్ని
ఈ నెల 4వ తేదీన బాన్సువాడ నియోజవర్గానికి బిఆర్ఎస్ పార్టీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ విచేస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. సోమవారం చందూర్ మండలంలో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ప్రతి గ్రామ అధ్యక్షులు, సర్పంచ్‌లు ప్రజలను తరలించి కేటిఆర్ సభను విజయవంతం చేయడంపై చర్చలు జరిపారు. సమావేశంలో సర్పంచ్‌లు కర్లం సాయిరెడ్డి, సత్యనారాయణ, దేవిసింగ్, రవి, బీఆర్ఎస్ మండల సెక్రెటరి సంజీవ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్యారం అశోక్ యాదవ్, కృష్ణగౌడ్, రవి, రాములు, లాల్య, మాజీ చైర్మన్ మాధవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ జ్యోతి సాయిలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లల్లూ, రాములు, సాయిరెడ్డి, బొట్టె శంకర్, టీచర్ సాయిలు, బాలరాజు, శ్రీరామనారాయణ, లక్ష్మయ్య, లక్ష్మణ్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ వాగ్దానాలు అమలు ఎక్కడ?

- దేశం కోసం ప్రాణా త్యాగం చేసిన మహాత్ముడు గాంధీ
- ఎంపి అరవింద్ కంటే మోదీ పెద్ద అబద్దాల కోరు



ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి
మోదీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలుకు అతిగతి లేదని, దేశం కోసం ప్రాణా త్యాగం చేసిన మహాత్ముడు గాంధీ అని ప్రత్యేక జయంతి ఉత్సవాల సందర్భంగా సమాధి వద్దకు వెళ్లి వంగి వంగి దండాలు పెట్టడం తిరిగివచ్చి గాంధీని చంపిన గాడ్సేను పొగడడం మోడీకి, బిజెపి కే చెల్లిందని,ఎంపి అరవింద్ కంటే మోదీ పెద్ద అబద్దాల కోరని ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాల్లో 15 లక్షల ఇస్తానని చెప్పి నేటి వరకు ఆ ఊసు ఎత్తడం లేదని ప్రజలకు యువతకు పెడుదువ పట్టించడానికి జిల్లా పర్యటనకు వస్తున్నాడని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.

21 కోట్ల నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇందల్ వాయి మండలంలోని తిర్మన్ పల్లి, వెంగల్పాడ్, అన్సాన్ పల్లి, ఎల్లారెడ్డిపల్లి, గన్నారం, నల్లవెల్లి, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కొడంగల్లో రేవంత్ రెడ్డి ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా అన్నాడని కాని ఏమైందని, మళ్ళీ ఎంపీగా పోటీ చేశాడన్నారు.కాంగ్రెస్ బిజెపి ప్రతిపక్షాల నాయకుల మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని,మోడీ మాటలను నమ్మే పరిస్థితుల్లో నిజామాబాద్ ప్రజలు లేరని,పసుపు బోర్డు హామీలు నీటి మూటలే అని,హమి ఇచ్చినోడే దొరుకుతలేదని మోడీని ఎవరు పట్టుకుంటారని వివరించారు. దేశం కోసం పోరాడిన వ్యక్తి మహాత్మాగాంధీ అని, అలాగే తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు.

ఇందల్వాయి మండల కేంద్రం నుండి ధర్పల్లి వయా సిరికొండ మండలాలకు వెళ్లే ప్రధాన రహదారిని మరోమ్మత్తుల పనుల కొరకు 10 కోట్లు నిధులతో ప్రధాన రహదారిని పనులు చేసుకోవడం జరిగిందని, దీనికి బిజెపి నాయకులు గతంలో మట్టి పోసి, రాజకీయాలు చేశారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ వారు అమ్మకు అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తారా అన్న చందనంగా ప్రతిపక్ష నాయకుల తీరు ఉందన్నారు.

తెలంగాణ వస్తే రైతుబంధు వస్తుందని, ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి పెన్షన్ రూపంలో ప్రజలకు అందజేస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అబివృద్ధి పరంగా చెరువులు , కుంటలు, కోట్ల రూపాయలతో మరమ్మతులను ప్రతి గ్రామంలో చేయడం జరిగిందని వెల్లడించారు. కుల వృత్తులను కాపాడేందుకు, ప్రతి ఒక్క వర్గానికి ఆర్థిక పరంగా అన్ని కులస్తులకు సమన్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గుండ్ల కులస్తులకు చాపలు పంపిణీ, యాదవులకు మేకలు, గొర్లు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ వస్తే ఏమొస్తది అన్నా దానికి నిదర్శనంగా ఈ సంక్షేమ కార్యక్రమాలే నిదర్శనం ఉన్నాయన్నారు. మోదీ కి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఇష్టం లేదని, తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని అంటారని, తెలంగాణ వ్యతిరేకి మోదీ అని గుర్తు చేశారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మితో సామాజిక భద్రత కల్పిస్తున్నదని, బీడీ పెన్షన్ వృద్ధాప్య పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, రైతులకు 24 గంటలు కరెంట్ ప్రేమిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది కదా, మరి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఇతర రాష్ట్రాల్లో ఎందుకు అమలు అవుతలేవు, అమ్మకు అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తాడట, అన్నా చందంగా మారిందని వివరించారు. బిజెపి నాయకుల తీరు అన్ని రంగాల్లో అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం కేసీఆర్‌కు మరోసారి తెలంగాణ ప్రజలు, రూరల్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఎలక్షన్ వస్తున్న సందర్భంగా ప్రతిపక్ష నాయకులు అబద్ద ప్రచారాలు చేసుకుంటూ దగ్గరికి వస్తున్నారని, గతంలో ఇచ్చిన మాట పసుపు బోర్డు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అభివృద్ధి చేసే వారెవరో మాటలు చెప్పే వారెవరో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని వివరించారు.కమలాపూర్ అర్

రోడ్డు నుండి తిర్మన్ పల్లి

వరకు వయా గిరిజన మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణంకోసం రూ.2 కోట్ల 30 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టాలనున్నట్టు తెలిపారు. తీర్మన్పల్లి గ్రామంలో రూ.3 కోట్ల 51 లక్షల నిధులతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనము ప్రారంభించడం జరిగింది. గ్రామంలో రూ.11.53 లక్షలు నిధులతో వైకుంఠధామంను ప్రారంభించారు. వెంగల్పాడ్ గ్రామంలో రూ. 5.00 లక్షలు నిధులతో ఇమ్యూనైజేషన్ సెంటర్‌ను, కోటి 30 లక్షలు వెంగల్పాడ్ నుండి నల్లవెల్లి వరకు వయా కేకే. తాండలో బిటి రోడ్డు రెన్యువల్‌కు శంకుస్థాపన చేశారు. వెంగల్పాడ్ గ్రామంలో 13లక్షలతో నిర్మించిన అంగన్వాడి భవనం ప్రారంభించారు. ఆర్‌అండ్‌బీ రోడ్డు నుండి అన్నాన్పల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు రెన్యువల్ కొరకు రూ. 54 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు.అన్నాన్పల్లి గ్రామంలో రూ .25 లక్షల నిధులతో గోదాం నిర్మాణం కొరకు శంకుస్థాపన, రూ 5 లక్షల నిధులతో నిర్మించిన ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. 85 లక్షల నిధులతో అన్నాన్పల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన, అన్నాన్పల్లి గ్రామంలో కోటి 61 లక్షలతో నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రంను ప్రారంభించారు. ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోరూ.5 లక్షలు నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో వ్యయం: రూ. 50 లక్షలు నిధులతో నిర్మించిన అంతర్గత సి.సి. రోడ్లు , మురికి కాలువలు, రూ. 80. లక్షల నిధులతో నిర్మించిన గంగమ్మ దేవి ఆలయం ప్రారంభోత్సవం, రూ. 7.50 లక్షలు నిధులతో నిర్మించిన ఎస్సి (మాదిగ) కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ భదవత్ రమేష్ నాయక్, జెడ్పిటిసి సుమన రవిరెడ్డి, వైస్ ఎంపీపీ భూసని అంజయ్య మండల అధ్యక్షులు చిలువేరి దాస్, సొసైటీ చైర్మన్ గోవర్దన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పులి శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లోలం సత్యనారాయణ , ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రఘునథన్ రాము, పాశం కుమార్, దాస్, క్రాంతి, సర్పంచ్ నరేష్, మోహన్ నాయక్, విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి, మమత శేఖర్,సుమిత్ర చందర్, ఎంపిటిసి బాబురావు, శ్రీనివాస్ యాదవ్, పులి సాగర్,పులి వసంత, సర్పంచులు, ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన గ్రామశాఖ కార్యవర్గం సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి తెలిపారు. అనుబంధ సంఘాల విభాగాలను కూడా యమించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా రేవతి గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా గోపిడి రాజేశ్వర్, ఉపాధ్యక్షుడిగా మేకల క్రాంతి, కార్యదర్శిగా ఎడ్ల శ్రీకాంత్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బద్దం రవి, ఉపాధ్యక్షుడిగా ఆలకుంట శేఖర్, కార్యదర్శిగా చిటిమెల సృజన్, హరిజన విభాగం అధ్యక్షుడిగా మోదీని శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా పోడేటి అనిల్, ఉపాధ్యక్షుడిగా మేకల రంజిత్, కార్యదర్శిగా చెరుకు రాకేష్, బీసీ విభాగం అధ్యక్షుడిగా ఏదుల రాజేందర్, కార్యదర్శిగా మామిడి మధు, గిరిజన విభాగం అధ్యక్షుడిగా పెద్ది సృజన్ లను నియమించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, న్యాయవాది ఏలేటి గంగాధర్, జిల్లా కిసాన్ కేత్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, మండల బీసి సెల్ అధ్యక్షుడు కుందేటి శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి


చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ-బోధన్‌టౌన్
పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా వార్డులలోని కాలనీలలో పరిశుభ్రత పనులపై మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించింది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన మురికిని తొలగించారు. ముండ్ల పొదలను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులున్నారు.

కోనసముందర్‌లో పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్

నవతెలంగాణకమ్మర్ పల్లి
మండలంలోని కోనసముందర్ గ్రామంలో కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్ సోమవారం సాయంత్రం పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి తనను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద ప్రతీ మహిళాల ఖాతాలో ప్రతీ నెల రూ.2500 నగదు బదిలీ కింద వస్తాయని తెలిపారు.రైతు పెట్టుబడి సాయం సంవత్సరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేల సాయం అందుతుందని తెలిపారు.పింఛను రూ.4వేలకు పెంచి, రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టి గెలుపుతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ఒక్కసారి కాంగ్రెస్ పార్టికి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేసారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు ఉన్నారు